ఓరోజు కోదండరామయ్య హడావిడిగా వచ్చాడు. వస్తూనే "ఒరేయ్ హరీ! చూశావా మా వాడు నన్ను ఎంత మాటన్నాడో. మా కామాన్ని తీర్చుకున్న ఫలితంగా వాడు పుట్టాడట. దానిలో మా స్వార్థం వుందట! మా శాంత అదృష్టవంతురాలు. ఈ మాటలన్నీ భరించే బాధ నుండి విముక్తురాలు అయింది. 'ఇంకా ఆ తుచ్ఛుడి పంచనే బ్రతకడమెందుకు, మీరూ వచ్చేయండి'అని స్వర్గం నుంచి మా శాంతి పిలుస్తున్నట్టుందిరా" అన్నాడు.

తల్లిదండ్రుల పట్ల కోదండరామయ్య కొడుకు ఏర్పరచుకున్న తుచ్ఛమైన అభిప్రాయానికి అతనిపై అసహ్యం వేసింది. ఈ అన్యాయాన్ని చూస్తూ నిగ్రహించుకోలేక పోయాను. మర్నాడు వాడింటికి వెళ్లాను. ఇంట్లో అడుగుపెడుతూ ఏవో కేకలు వినిపిస్తుంటే గుమ్మం దగ్గరే ఆగాను.

"ఉన్నావు కాదు, చచ్చావుకాదు. మా ప్రాణాల్ని తోడేస్తున్నావు. వేపుడు చేస్తే పులుసు కావాలంటావ్. పులుసు చేస్తే వేపుడు కావాలంటావ్" కోడలి కంఠం.

"అప్పనంగా రెండు పూటలా తిండి పెడుతున్నందుకు సంతోషించు. పెట్టింది తినక అది కావాలి, ఇది కావాలి అని సాధింపొకటా? మాకు జిడ్డులా పట్టుకున్నావ్. నీ గురించి మాకు ఓ సరదా, సంతోషం లేకుండా పోతున్నాయ్" అంటూ లేచాడు కొడుకు.

"చాలురా. కడుపు నిండిపోయింది" అంటూ కంచంలో చెయ్యి కడుక్కుని లేచిపోయాడు కోదండరామయ్య.

నేను చెప్పదల్చుకున్న నాలుగు మాటలూ చెప్పడానికే నిశ్చయించుకుని లోనికి అడుగు పెట్టాను. కోదండరామయ్య కొడుకు సూర్యాన్ని పిల్చాను.

"బాబూ సూర్యం! పెద్దవాడిని నేనో మాట చెప్తాను వింటారా?"

"చెప్పండి"

"మనం పక్షులం కాదు రెక్కలొస్తే ఎగిరి పోయి జన్మనిచ్చిన తల్లినీ, తండ్రినీ మరిచిపోడానికి. వృక్షాలం కాదు కాపు అయిపోగానే కొట్టి పారేయడానికి. మనుషులం! పేగు తెంచుకు పుట్టిన కొడుకు పట్ల తండ్రికి, తనకు జన్మ నిచ్చిన తండ్రి పట్ల కొడుక్కు మమతానురాగాలు, ఆత్మీయత, అనుబంధం వుండాలి. మృత్యువుకు అతి చేరువలో వున్న మేం కోరేది కాస్త మనశ్శాంతి, తృప్తి! అదే కరవైన నాడు మాకు జీవించడం వ్యర్థం అనిపిస్తుంది."

"ఒరేయ్ హరీ! ఎందుకురా ఈ ఉపన్యాసం?" అంటూ అడ్డుపడబోయాడు కోదండరామయ్య.

"నువ్వుండరా. నేను చెప్పేది పూర్తిగా చెప్పనియ్. బాబూ! కని, పెంచి పెద్ద చేసి ప్రయోజకుల్ని చేసిన తలిదండ్రులను వృద్ధాప్యంలో ఆదుకోవడం బిడ్డల కనీస బాధ్యత. ఈ బాధ్యతను మరచి ఏదో పని చెయ్యని యంత్రాన్ని అవతలికి విసిరేసినట్లు తండ్రిని విసిరేస్తే అది మానవత్వం అనిపించుకోదు. కాస్త నీ తండ్రిని ప్రేమగా చూసుకోనాయనా. రేపొద్దున నీకూ తలపండి కొడుకు పంచన బ్రతికే రోజు వచ్చినపుడు నీ కొడుకూ ఇలా ప్రవర్తిస్తే నీ కెంత బాధ కలుగుతుందో ఆలోచించు" అన్నాను.

నా మాటలు వారిలో ఆలోచనను రేకెత్తించక పోగా ఆవేశాన్ని కలిగించాయి. నన్ను కొడుకూ, కోడలు కలిసి తిట్టిపోశారు.

ఇది జరిగిన మర్నాడో ఘోరమైన వార్త విన్నాను. కోదండరామయ్యకు పక్షవాతం వచ్చింది. అతని పరిస్థితి ఇప్పుడెంత ఘోరంగా వుంటుందో ఊహించాను. మర్నాడు కోదండరామయ్యను పలకరించడానికి వెళ్ళాను. మంచం మీద జీవచ్ఛవంలా పడి వున్నాడు. బట్టలుమురికికంపు కొడుతున్నాయి. అన్నీ మంచం మీదే అనుకుంటా మంచం కింద రాత్రి తిన్న ఎంగిలి కంచం అలాగే వుంది. ఈగలు ముసురుతున్నాయి. నన్ను చూసి చిన్నపిల్లాడిలా నా గుండెల్లో తల పెట్టి బావురుమన్నాడు. ఓదార్చాను. రాత్రులు నిద్ర పట్టడం లేదనీ, రోజుకో మాత్ర చొప్పున వేసుకుంటాను- ఓ ఇరవై స్లీపింగ్ పిల్స్ తెచ్చిపెట్టమని నన్ను అర్థించాడు. నాకు చేతులెత్తి నమస్కరించాడు.

అప్రయత్నంగా నా కాళ్ళు మెడికల్ షాపు వైపు నడిచాయి. నడుస్తూనే ఆలోచించాను. నిజంగా వాడు నిద్ర లేకనే ఇవి తెచ్చి పెట్టమన్నాడా? లేక ఆత్మహత్య చేసుకునేందుకా? వాడు ఏ ఉద్దేశంతో అడిగినా నేను చేసేది మంచి పనే అనిపించింది. ఒకవేళ ఈ బిళ్లలు వాడికి ఇవ్వడం ద్వారా వాడు చనిపోడానికి నేను సహాయపడినా నాకు తప్పు లేదనిపించింది. 'మెర్సీ కిల్లింగ్' గురించి పేపర్లో చదువుతున్నాను. ఇదీ ఒక విధంగా మెర్సీ కిల్లింగే. నయం కాని దీర్ఘ రోగుల్ని మెర్సీ కిల్లింగ్‌తో చంపడం తప్పు కాదని అమెరికా కోర్టులు తీర్పు కూడా ఇచ్చాయట! ఈ విధంగానైనా వాడు బాధల్నుంచి విముక్తుడవుతున్నాడు అనుకున్నాను.

నిద్రమాత్రలు వాడికిచ్చి ఓదార్చి వస్తుంటే నాకు అప్రయత్నంగా కళ్లు చెమ్మగిల్లాయి. వాడు చూసిన చూపు నాకు వాడి కడసారి చూపులా అనిపించింది. ఆ మర్నాడే కోదండరామయ్య మరణవార్త! శవాన్ని చివరిసారిగా చూడడానికి వెళ్లాను. బ్రతికినంతకాలం శాంతిలేని జీవితం సాగించి అలసిపోయి విశ్రాంతి తీసుకుంటున్నట్లున్నాడు కోదండరామయ్య. ఒక మూసలి ఆవు కుత్తుకను కత్తితో కత్తిరించి హాయిగా నవ్వుతున్న కసాయి.

●

# సమస్యాపూరణం

*29-9-89* సంచికలో ఇచ్చిన సమస్యకి విశేషంగా ప్రతిస్పందన వచ్చింది. చాలా చక్కని పూరణలు అధిక సంఖ్యలో రావడం సంతోషకరం. విజేతలు ఇద్దర్నీ అభినందిస్తూ బహుమతి మొత్తం చెరి పాతిక రూపాయలు పంపే ఏర్పాటు చేస్తున్నాము.

సమస్య

## 'మామూలు!?'

* మామూళ్ళోయ్ మామూళ్ళు!?
చాలా మామూలుగా మొదలైన దోపిళ్ళు
జీతం కంటె రుచియైన చిరుతిళ్ళు
అవినీతి కని తెరచిన వాకిళ్ళు
పండుగులకూ తప్పవు ఈ మామూళ్ళు
ఇవ్వనివారిపై పెరుగును వత్తిళ్ళు

ఇవి లేనిదే కదలవు ఏ ఫైళ్ళు
అరుగును తప్ప మన కాళ్ళు
ఎల్లెడల వ్యాపించాయి వీటి వేళ్ళు
వీటి వల్ల విరిగేని సామాన్యుల కీళ్ళు
— మన్యం శ్రీనివాసపురుషోత్తం, పాలమూరు


* "ఆడదానిగా పుట్టినందుకు వరకట్నం
మామూలు
నిరుద్యోగి కాస్తా ఉద్యోగి కావాలంటే
తప్పని లంచం మామూలు
పండుగ పబ్బాలకు నగటున మనిషి అర్పించే
తన జీ(వి)తం మామూలు
గుడిలో దేవుని దర్శించాలన్నా సమర్పించ
వలసిందే కదా మామూలు!?
— ఉజ్వల ప్రసాద్, రామవరం

రూ. 25/- గెలుపొందండి

ఈ వారం సమస్య

## వెలుగు

# లివ్
# లైఫ్
# కింగ్‌సైజ్







O&M/102/Tel

## FOUR SQUARE
KINGS

చివరి దమ్మువరకు అదే పరిపూర్ణ రుచి

చట్టబద్ధమైన హెచ్చరిక: సిగరెట్టు త్రాగడం ఆరోగ్యానికి హానికరం
STATUTORY WARNING. CIGARETTE SMOKING IS INJURIOUS TO HEALTH